క్లుప్తంగా

'ప్రచారంలో పాల్గొంటే చర్యలు'

రామాపురం : మండలంలోని 13 గ్రామ పంచాయతీ పరిధిలోని ఉపాధి సిబ్బంది వలంటీర్లు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటే చర్యలు తప్పవని ఎంపీడీఓ ప్రభాకర్ తెలిపారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో మంగళవారం ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి పనులు కూలీలకు కల్పించాలని, పనులు చేసేటప్పుడు నాణ్యతగా చేపట్టాలన్నారు. ఎవరు అడిగిన వెంటనే వారికి పనులు కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో ఏపీఓ సురేంద్రనాథరెడ్డి, టీఏలు, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న మహాభారత యజ్ఞం

చిన్నమండెం : కేశాపురం గ్రామం రెడ్డివారిపల్లెలో నిర్వహిస్తున్న పంచమవేద మహాభారతం వైభవంగా సాగుతోంది. ప్రముఖ భాగవతారిణి స్వర్ణలతచే ఈ యజ్ఞం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న గడికోట మోహన్‌రెడ్డి

రామాపురం : నీలకంఠ్రావుపేట పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులైన గడికోట శ్రీకాంత్‌రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, వెంకటరెడ్డి, సర్పంచ్‌లు భూషన్‌రెడ్డి, అయూబ్, మాజీ సర్పంచ్ రఫీ, జాఫర్, రామసుబ్బారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మురళీధర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రాళ్లదాడి హేయమైన చర్య



ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి

నందలూరు (రాజంపేట) : సిద్ధం బస్సు యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాళ్ల దాడి సంఘటన హేయమన చర్య అని ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజల హృదయాలను చూరగొన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రజలు నీరాజనం పడుతుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడడం దారుణమన్నారు. ప్రజల నుంచి జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఈ ఎన్నికల లోనూ గెలవలేమన్న అక్కసుతోనే రౌడీమూకలతో రాళ్లదాడి చేయించడం సిగ్గుచేటన్నారు. ఈ ఘటనపై ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. జరగబోయే ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్‌కు ప్రజలు పట్టం కడతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



పల్లవి

సంబేపల్లె : మోడ్రన్ పెంటథ్లాన్ పోటీలకు సంబేపల్లె ఆదర్శ పాఠశాల విద్యార్థిని పల్లవి ఎంపికైట్లు పీడీ షామీర్ బాషా ఓ ప్రకటనలో తెలియజేశారు. గత నెల 30న తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పోటీలను నిర్వహించారన్నారు. ఈ పోటీలలో ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం.పల్లవి అండర్-19 విభాగంలో పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయ పాఠశాల పోటీలకు ఎంపికైందన్నారు. ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని అమరావతిలో జరుగు 67వ జాతీయ పాఠశాల పోటీలలో పాల్గొననుందన్నారు.

ప్రచారంలో ఎన్‌ఆర్‌ఐలు

రాజంపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే బీసీలకు మేలు జరిగిందని గల్ఫ్ కో-కన్వీనర్ గోవిందు నాగరాజు అన్నారు. మంగళవారం ఈడిగపాలెంలో రెండవ రోజు గల్ఫ్ కన్వీనరు ఇలియాస్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యమన్నారు. బీసీలు, ఎస్టీలు, ఎస్సీలు, మైనార్టీలు సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమన్నారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిలు మనసున్న మారాజులన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వారిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ప్రాంతీయవైద్యశాల మాజీ డైరక్టరు ఖాజామోహిద్దిన్, ఎన్‌ఆర్‌ఐ గౌస్, సత్తార్, కేకే, రాజేంద్రయాదవ్, పోలి మహేంద్రరెడ్డి, మండెం రహీం, మండెం అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానానికి దారిలేక ఇక్కట్లు

పెనగలూరు (ఓబులవారిపల్లె) : శ్మశానానికి వెళ్లే దారి లేక పెనగలూరు దళితవాడకు చెందిన దళితులు ఇక్కట్లు పడుతున్నారు. ఎవరైనా చనిపోతే పొలాల్లో గెనుముకట్టపై శవాన్ని చేతులపై తీసుకువెళ్తున్నారు. శవం ఉన్న పాడిని నలుగురు మోయాల్సి ఉండగా దారిలేక ఇక్కట్లు పడుతూ శవాన్ని శ్మశానానికి తీసుకువెళ్తున్నారు. కొన్నేళ్లుగా స్మశానానికి దారి చూపించాలని కోరుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా శ్మశానానికి దారి చూపించాలని దళితులు కోరుతున్నారు.

మేనిఫెస్టోను పవిత్రంగా భావించాం

- 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతానికి పైగా నెరవేర్చాం
- ఎన్నికల వస్తే బూటకపు హామీలతో ప్రజల ముందుకు చంద్రబాబు
- అరవీడులో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌కుమార్ రెడ్డి, మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ జకియా ఖానంలు



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం



ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్‌కుమార్‌రెడ్డిలు

గాలివీడు : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతానికి పైగా నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని, ఏదైనా మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తి జగన్ అని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకీయాఖానం, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం గాలివీడు మండలం అరవీడుతోపాటు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులకు మహిళలు కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను జగన్ భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావించి ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం జగన్ నెరవేర్చారన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను ఆన్‌లైన్‌లోనే లేకుండా చేశారన్నారు. అదే జగన్‌కు చంద్రబాబుకున్న తేడా అని చెప్పారు. 1993 - 1994లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు మద్యపాన నిషేధం, రూ.2లు కిలో బియ్యం పథకాలు అమలు చేయగా, 1995లో చంద్రబాబు ఆ పథకాలను రద్దు చేశారని ఆయన గుర్తు చేశారు. 1998 మహానాడులో ఎన్నో హామీలను గుప్పించి 1999లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు చెప్పిన హామీలను నెరవేర్చలేదన్నారు. 2013-14లో చెప్పిన హామీలను చంద్రబాబు అమలు చేయక మాట మీద నిలబడని వ్యక్తిగా చంద్రబాబు పేరొందారన్నారు. త్వరలో సీఎం జగన్ విడుదల చేయనున్న మేనిఫెస్టో కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారంటే జగన్‌పై ప్రజల్లో భరోసా ఏంటో అర్థమవుతోందన్నారు. అధికార ప్రతినిధి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు హామీలను, భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు నమ్మడం లేదని, జగన్ ప్రభుత్వంలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఈ ప్రభుత్వంలో మేలు జరిగింటేనే మద్దతుగా నిలవాలన్న వ్యక్తి సీఎం జగన్ అని అన్నారు. ఈ విధంగా చెప్పే వ్యక్తిని ఎక్కడా చూసి ఉండమన్నారు. ఆయా గ్రామాల్లోని బీసీలు, ఎస్సీలు, ముస్లింలు ప్రచారానికి వచ్చిన వారికి ఆత్మీయ స్వాగతాలు పలికి తామంతా సంక్షేమ ప్రదాత జగన్ వెంటే ఉంటామని నాయకులకు తెలియజేశారు. ప్రచారంలో ఎమ్మెల్యే వెంట జనవాహిని కదిలివచ్చింది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మండల ఇన్‌చార్జ్ సుదీప్‌రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రమేష్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషన్‌రెడ్డి, మండల మైనార్టీ నాయకులు ఖాదర్‌మొద్దిన్(ఎస్‌కే), సర్పంచ్‌లు ఉమాపతిరెడ్డి, మల్లికార్జుననాయుడు, కేశవరెడ్డి, వెంకటాద్రి, ఉమాప్రభాకర్, మాజీ ఎంపీపీ బండి చిన్నరెడ్డి, సర్పంచ్‌లు నారాయణ, కేశవరెడ్డి, ఆవుల హరిష్ కుమార్‌రెడ్డి, నారాయణ, ఎంపీటీసీలు చిన్నరెడ్డి, మాజీ ఎంపీటీసీ చిన్నపరెడ్డి, మాజీ ఎంపీటీసీ దాసరి చిన్నరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గుమ్మా అమర్‌నాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సత్యారెడ్డి, వెంకటాద్రి, బ్రహ్మానందరెడ్డి, దాసరి మధుసూదన్‌రెడ్డి, శివగంగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ అబ్దుల్ రెహమాన్, మైనార్టీ నాయకులు మస్తాన్ వలి, వలిసాబ్, వలి , శ్రీరాములు, సచివాలయం కన్వీనర్ మహేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు భానుమూర్తిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మహబూబ్‌బాష, అహమ్మద్, క్రిష్ణారెడ్డి, సాదక్ వలి, జహద్, అలీ, ఆసీఫ్, ఇలియాజ్, మోహన్‌రెడ్డి, రామచంద్ర, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరి ఆశీస్సులతో 18న నామినేషన్

- అందరికి అందుబాటులో ఉండే వ్యక్తిని
- ముమ్మరంగా ప్రచారంలో పాల్గొన్న ఆకేపాటి అమరనాథరెడ్డి



ఓటును అభ్యర్థిస్తున్న ఆకేపాటి అమరనాథరెడ్డి

సుండుపల్లె(రాజంపేట) : ప్రజలందరి ఆశీస్సులతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈనెల 18న నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి తెలిపారు. సుండుపల్లె మండలంలోని రాయవరం గ్రామ పంచాయతీలోని ఎగువజంగం పల్లె, దిగువ జంగంపల్లె, సాయినగర్, కుడుంవాడ్లం పల్లె, రాయవరం, మిట్టమీదపల్లెలతోపాటు పలు గ్రామాల్లో నాల్గవ రోజున ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికి అందుబాటులో ఉండే వ్యక్తినన్నారు. ఎవరు ఏ టైంలో అయిన తన సహాయం కోరితే వెంటనే స్పందించే వ్యక్తిని అన్నారు. నేను లోకల్, అన్ని వర్గాల మద్దతుకు నాకే ఉంటుందనే ప్రగాఢ విశ్వాసం ఉందన్నారు. నిరంతరం ప్రజాసేవ నాది అని ఓటర్లకు విన్నవించారు. మీ ఇంట జగనన్నతోనే మేలు జరిగివుంటే ఓటు వేయండి అని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రచారానికి ఓటర్ల నుంచి అనూహ్యస్పందన లభిస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి, యర్రపురెడ్డి ఆరంరెడ్డి, రామస్వామిరెడ్డి, ఆజంతమ్మ, వైస్ ఎంపీపీ రెడ్డమ్మ, భానుప్రకాశ్‌రెడ్డి, కొత్తపల్లె మోహన్, సర్పంచు ఆకుల శ్రీను, రామాజయచంద్ర, జెడ్పీటీసీ ఇస్మాయిల్, నాగేంద్ర, చంద్రనాయక్, రహీంబాషా, కలీంబాషా, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గెలుపు కోసం ఒకతాటిపై నడుద్దాం



రమేష్‌రెడ్డిని సత్కరిస్తున్న ఎంపీపీ, నాయకులు

లక్కిరెడ్డిపల్లె : రాయచోటి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రెడ్డప్పగారి రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని స్థానిక ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి నివాసంలో ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరం కలిసికట్టుగా ఒకతాటిపై నడుస్తూ పార్టీ అభీష్టం మేరకు అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటి ప్రచార కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలన్నారు. సీఎంగా జగనన్నను మరోసారి గెలిపించుకొని సంక్షేమ ప్రభుత్వాన్ని నెలకొల్పడంలో సహాయ సహకారాలు అందిద్దామని తెలియజేశారు. అనంతరం ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయడానికి కలసికట్టుగా ముందుకు సాగుతామన్నారు. దప్పేపల్లి మేడిమాకుల గుంత నుండి ప్రచారం ప్రారంభించనున్నట్లు చెప్పారు. అనంతరం మాజీ ఎంపీపీ రెడ్డయ్య మాట్లాడుతూ ప్రచారంలో నాయకులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై దృష్టి పెట్టండి

మండల సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపీపీ విజయ్ రెడ్డి

పెనగలూరు (ఓబులవారిపల్లె) : వేసవి కావడంతో మండలంలోని తాగునీటి సమస్యపై అధికారులు, పాలకులు దృష్టి సారించాలని వైస్ ఎంపీపీ కొండూరు విజయ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీపీ సౌందర్య అధ్యక్షతన ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడైనా నీటి సమస్య ఉంటే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే విధంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ అనంతంపల్లి చుట్టుపక్కల గ్రామాలలో తాగునీటి సమస్య ఏర్పడిందని, పైపులు బోర్లలో వేస్తే పంపులు కూడా మార్చాల్సి వస్తుందన్నారు. అందుకోసం చర్యలు తీసుకుని సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్లకు నీరు అందడం లేదని, ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించేందుకు సచివాలయ సిబ్బందితో కలిసి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. బోర్లలో నీరు అందకుంటే వెంటనే పైపులు వేసి సమస్యను పరిష్కరించాలన్నారు. అంతకుముందు ఎంపీపీ సౌందర్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ సుబ్బరాయుడు, పొందలూరు నీటి సంఘం అధ్యక్షుడు వీరనారాయణ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధికి వైఎస్సార్‌సీపీని గెలిపిద్దాం



సిద్దవటం: ప్రచారం నిర్వహిస్తున్న మేడా మధుసూదన్‌రెడ్డి, సాయిభరత్‌రెడ్డిలు

సిద్దవటం : సంక్షేమాభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందామని సిద్దవటం మండలం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ మేడా మధుసూదన్‌రెడ్డి, ఆకేపాటి అమరనాథరెడ్డి తనయుడు ఆకేపాటి సాయిభరత్‌రెడ్డిలు ఓటర్లకు తెలియజేశారు. కాగా మంగళవారం మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ప్రచారానికి వెళ్లినా నాయకులకు అడుగడుగునా జననీరాజనాలు లభించాయి. మహిళలు హారతులతో పట్టి ప్రచారానికి తన సంపూర్ణ సంఘీభావాన్ని తెలియజేశారు. సిద్దవటం మండలంలోని పెద్దపల్లె పంచాయతీ పరిధిలోని పది గ్రామాల్లో మంగళవారం నాయకులు ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలు అందాలన్న, పింఛన్, ప్రభుత్వ సేవలు ఇంటి వద్దకే అందాలన్న వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటిని, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను మెజార్టీలతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద, బడుగు, బలహీనవర్గాల పక్షపాతి అన్నారు. అంతేగాకుండా కులం, మతం, వర్గం, ప్రాంతం, రాజకీయ పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏకుల రాజేశ్వరిరెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, పల్లె సుబ్బరామిరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులరెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, వి.శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, పార్టీ నాయకులు కె.వి.సుబ్బయ్య, గోపాలస్వామి, రావుల సుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, మచ్చా సుబ్బరాయుడు, వల్లిచాన్, మేకపాటి సుబ్బారెడ్డి, జానకిరామయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌కు తోడుగా ప్రజలంతా సిద్ధం

రాజంపేట రూరల్ : రాష్ట్ర ప్రజలందరూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా మేమంతా సిద్ధమంటూ ఆయన వెంట నడుస్తున్నారని ఆకేపాటి సాయి భరత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు పంచాయతీలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి అండగా నిలవండి



సంక్షేమ లబ్ధిని ప్రజలకు వివరిస్తున్న నాయకులు

చిట్వేలి : సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరూ అండగా నిలవాలని మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం తుమ్మచెట్లపల్లి హరిజనవాడ, కెకె వడ్డిపల్లి, సాయంత్రం చిట్వేలి హరిజనవాడ, అరుంధతివాడల్లో ఎల్‌వీ మోహన్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ మలిశెట్టి వెంకటరమణలతో కలిసి కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి జగనన్న ప్రభుత్వం అమలుపరిచిన సంక్షేమ, అభివృద్ధి పథకాల వల్ల జరిగిన లబ్ధిని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. రాజంపేట ఎంపీ అభ్యర్థిగా మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇచ్చి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రభాస్కర్ రెడ్డి, వల్లెపు సుబ్బరాయుడు, డైరెక్టర్ గుంటి వేదవ్యాస్, లింగం పద్మాకర్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన 100 మంది యువకులు

పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా



పార్టీ చేరిన యువతతో నాయకులు

రాజంపేట రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనా దక్షతను, రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న విశేష కృషికి ఆకర్షితులై టీడీపీ, జనసేనకు చెందిన 100 మంది యువకులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని ఆకేపాటి భవన్(వైఎస్సార్‌సీపీ కార్యాలయం)లో మంగళవారం రాత్రి ఏపీఐఐసీ డైరెక్టర్ తంబెల వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకుడు రెడ్డిమాసి రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో విచ్చేసిన 100 మంది యువకులకు ఆకేపాటి అమరనాథరెడ్డి సోదరుడు సీనియర్ నాయకులు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలాలు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో రాజంపేట పట్టణం, వెంకటరాజంపేటతోపాటు నందలూరు మండలాలకు చెందిన ఇర్ఫాన్, రాజేష్, శివ, తేజు, గిరి, వెంకట్‌లు ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ యూత్ అధ్యక్షులు జుబేద్, వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆశీర్వదించండి



ఎన్నికల ప్రచారం చేస్తున్న దేవనాథరెడ్డి

చిన్నమండెం : వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డిలను మరోమారు అఖండమైన మెజార్టీతో గెలిపించాలని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి కోరారు. మంగళవారం చిన్నమండెం మండల కేంద్రంలో బస్టాండ్ సర్కిల్, సాయినగర్, పోలీస్‌స్టేషన్ వీధులలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. దేవనాథరెడ్డి మాట్లాడుతూ మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు బాబురెడ్డి, వైస్ ఎంపీపీ ఏజాజ్ అలీఖాన్, కో-ఆప్షన్ మెంబర్ గౌస్‌సాబ్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, మండల జేసీఎస్ కన్వీనర్ అంజనప్ప, ఎంపీటీసీలు రమేష్, రమణ, శ్యామ్, వెంకటప్పనాయుడు, గంగులయ్య, రెడ్డప్ప, సర్పంచులు నజీర్‌అహమ్మద్, లోకేశ్వరరెడ్డి, లక్ష్మీరెడ్డి, అఫ్రోజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలి

రాయచోటి టౌన్/లక్కిరెడ్డిపల్లె/రాజంపేట రూరల్ : అగ్నిప్రమాదాల నివారణపై విద్యార్థులకు కనీస అవగాహన కలిగి ఉండాలని ఆయా మండలాల అగ్నిమాపక కేంద్రాల అధికారులు పేర్కొన్నారు. మంగళవారం అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేసవిలోనే ఎందుకు అగ్నిప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తాయనే విషయాలను విద్యార్థులకు వివరించారు. ఇళ్లలో జరిగే ప్రమాదాలపై విద్యార్థులు పూర్తి స్థాయిలో తెలుసుకొని ఉండాలని అప్పుడే ప్రమాద సమయంలో మనల్ని మనం కాపాడుకునేందుకు వీలుంటుందని అన్నారు. అలాగే ఇళ్లలో సిలిండర్ ప్రమాదం జరిగితే ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనే విషయాలపై కూడా పరిశీలనాత్మకంగా ప్రయోగం చేసి చూపారు.

రాష్ట్రాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం



ఇంటింటి ప్రచారంలో వైఎస్సార్ సీపీ నాయకులు

వీరబల్లె (రాయచోటి టౌన్) : రాష్ట్రాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమని గాలివీటి సోదరులు అన్నారు. మంగళవారం సావిపాయి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ జి.విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ జి.రాజేంద్రనాథరెడ్డి, నియోజకవర్గ నాయకులు మదన్ రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి గడపకు ప్రభుత్వం అందించిన సంక్షేమం వివరిస్తూ, అభివృద్ధిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరింత బాధ్యతతో చదవాలి

రాయచోటి టౌన్ : ఇప్పుడు వచ్చిన మార్కుల కంటే మరింత మెరుగైన మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్ఠతలు తీసుకురావాలని రాయచోటి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్ అన్నారు. మంగళవారం రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుండుపల్లె మండలం మడితాగు గ్రామానికి చెందిన షేక్ ఆరీఫుల్లా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలలో 431/440 మార్కులు సాధించాడు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, తల్లిదండ్రులతో నాహీరా, ముబారక్‌లను సన్మానించారు.

ముస్తాబైన రామాలయాలు

పుల్లంపేట : శ్రీరామ నవమి వేడుకలకు సీతారామాలయాలు ముస్తాబయ్యాయి. మండల పరిధిలోని ప్రతి గ్రామంలోని రామాలయాలు బుధవారం జరిగే వేడుకలకు ఆయా ఆలయాల కమిటీలు ఏర్పాట్లు చేశాయి. ఆలయాలను విద్యుత్ కాంతులతో సుందరంగా అలంకరించారు. సీతారాముల కల్యాణాన్ని వేదపండితుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్నారు. వసంతాలు చల్లుకుంటూ, ఆనందోత్సాహాలతో స్వామి, అమ్మవార్లను పురవీధుల గుండా ఊరేగింపులు జరుపనున్నారు.

ఘన నివాళులు

రాజంపేట టౌన్/చిట్వేలి : ప్రముఖ కవి, సంఘ సంస్కర్త అయిన కందుకూరి వీరేశలింగం పంతులు ఆధునిక సాహిత్య నిర్మాత అని తెలుగుభాషా సంరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగపల్లె వెంకటరమణ, మండల అధ్యక్షులు బొట్టు రామచంద్ర నాయుడు, ఉపాధ్యక్షులు నారాయణరాజు తెలిపారు. అలానే చిట్వేలి మండలంలోని శ్రీ సాయి వికాష్ హైస్కూల్‌లో వీరేశలింగం పంతులు చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే కాపుల లక్ష్యం!



శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న పండుగాయల రత్నాకర్, పాల్గొన్న నాయకులు

రాజంపేట : కాపులంతా ఏకమై వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని నార్త్ అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రతినిధి పండుగాయల రత్నాకర్ అన్నారు. మంగళవారం ఆకేపాటి అనిల్‌రెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, రాజంపేట కాపునేత, మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవికుమార్‌తో కలిసి రాజంపేట పాత బస్టాండులోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలోని కాపులు(బలిజలు) ఒకతాటిపైకి వస్తున్నారని, వారంతా వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డికి మద్దతుగా నిలిచామన్నారు. కాపులు సంక్షేమం జరిగిందంటే అది జగనన్న పాలనలోనే అని తెలియజేశారు. కార్యక్రమంలో గల్ఫ్ కన్వీనరు షేక్ ఇలియాస్, నందలూరు కాపు నేతలు అరిగెల సామిత్రి, అరిగె సోదరులు హరిబాబు, మణి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ దండు గోపి, కౌన్సిలర్లు సనిశెట్టి నవీన్, షేక్ మునాఫ్, పెంచలయ్యానాయుడు, తోట లక్ష్మీనారాయణ, దొడ్డిపల్లె భాస్కర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

'ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి'



ఎన్నికల ప్రచారంలో సాయికిషోర్‌రెడ్డి, నాయకులు

ఓబులవారిపల్లె : రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం యల్లాయపల్లె పంచాయతీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని సాయికిషోర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోను భగవద్గీతగా భావించి నవరత్నాలను ప్రకటించి అమలు చేశామన్నారు. హామీలను అమలు చేశాం కాబట్టే ప్రచారానికి వెళ్లిన ప్రతి గడపలో నీరాజనాలు వస్తున్నాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. అందరి బాగు కోరే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరి సీఎంగా ఎన్నుకొని సంతోషంగా ఉందామని ఓటర్లకు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జరుగు నారాయణరెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, వైస్ ఎంపీపీ జి.గౌరిశంకర్ రాజు, సర్పంచ్‌లు పోలి పాపిరెడ్డి, మల్లెం ఈశ్వరయ్య, లౌడి గంగురాజు, ఆళ్ల ఈశ్వరయ్య, చిత్తురు జిల్లా కో ఆర్డినేటర్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి, యువ నాయకులు వత్తలూరు యోగానందరెడ్డి, తుంగ గంగాధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, ముక్కా శ్రీకాంత్‌రెడ్డి, ముక్కా వెంకటసుబ్బారెడ్డి, ముక్కా నారాయణరెడ్డి, పసుపులేటి సుబ్బరాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా లబ్ధి చేకూర్చాం



ప్రచారంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నేతలు

రైల్వేకోడూరు అర్బన్ : నియోజకవర్గంలో కులమతాలకు, వర్గాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు నేడు అందుతున్నాయని, భవిష్యత్తులో సంక్షేమ అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీ పార్టీని ఆదరించి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని మంగళవారం జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మలు తెలిపారు. మండలంలోని వివి కండ్రిక పంచాయతీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు, గ్రామంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యేగా కొరముట్ల శ్రీనివాసులు గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివసాయి, సర్పంచ్ శ్రీరామ్ వినోద్, అంబటి మురళీ, అంజిరెడ్డి, బి.మల్లి, కార్యకర్తలు పాల్గొన్నారు.